GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

T MEDIA టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 సంచిక : 241 ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ శనివారం : ఏప్రిల్ 20-2024 పేజీలు : 3



# హైటెన్షన్ వైరు లాంటోడిని, టచ్ చేసి చూడు మాడిపోతావ్

## కేసీఆర్‌కు సీఎం రేవంత్ వార్నింగ్

**టీ మీడియా, ఏప్రిల్ 19, మహబూబ్‌నగర్:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ టార్గెట్ గా చెలరేగిపోయారు. తీవ్ర వ్యాఖ్యలతో కేసీఆర్ పై విరుచుకుపడ్డారు. తనను తాను హైటెన్షన్ వైరుతో పోల్చుకున్న సీఎం రేవంత్ రెడ్డి.. టచ్ చేసి చూడు కాకిలా మాడిపోతావ్ అంటూ కేసీఆర్ కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. కారు వర్క్ షాప్ నుంచి ఇంటికి రాదని, తూకానికి అమ్మాల్సిందే అంటూ బీఆర్ఎస్ ను ఉద్దేశించి చెలరేగిపోయారు సీఎం రేవంత్.మీ పార్టీ ఎమ్మెల్యేలు మీ దగ్గరే సరిగా ఉండటం లేదు.. పక్క పార్టీ నుంచి 20మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ లోకి వస్తారని చెబుతారా? అంటూ కేసీఆర్ పై ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ ను దొంగ దెబ్బ తీసేందుకు బీఆర్ఎస్, బీజేపీ కుట్ర చేస్తున్నాయని సీఎం రేవంత్ ఆరోపించారు. 23 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తనతో టచ్ లో ఉన్నారని కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు ఘాటుగా బదులిచ్చారు సీఎం రేవంత్.అటు బీజేపీ నేత డీకే అరుణపైనా రేవంత్ మండిపడ్డారు. పాలమూరుకు డీకే అరుణ చేసిందేమీ లేదన్నారు. ఎస్సీల వర్గీకరణ కావాలన్నా, సమస్యలు పరిష్కారం కావాలన్నా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు.ఆనాడు పాలమూరు ఊరు లేకపోయినా, పార్లమెంట్ లో నోరు లేకపోయినా కేసీఆర్ ను గెలిపించారు. పాలమూరు ఎంపీగా కేసీఆర్ ను గెలిపించి పంపిస్తే ఇచ్చింది ఏమిటీ.. తెచ్చింది ఏమిటీ..? కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన పాలమూరు యూనివర్సిటీలో అధ్యాపక ఖాళీలు కూడా కేసీఆర్ భర్తీ చేయలేదు. జూరాలతో పాటు పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయలేదు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేయలేదు. బీఆర్ఎస్ ఎంపీ శ్రీనివాస్ రెడ్డి పాలమూరు రంగారెడ్డి గురించి ఎప్పుడైనా పార్లమెంటు మాట్లాడారా..? మళ్లీ ఆయనకు ఎందుకు ఓటు వేయాలి? శ్రీనివాస్ రెడ్డికి ఓటు వేస్తే ఏం ఉపయోగం..?కేటీఆర్.. మీ కారు కరాబ్ కాలేదు.. ఇంజన్ అనుం చెడ్డది.. తూకానికి అమ్ముడే.. కారును బండకేసి కొట్టారు.. వంద మీటర్ల లోతులో బొందపెట్టారు. ఇంకా కేసీఆర్ పొంకనాలు కొడుతున్నాడు.. పిట్టల దొర 20 మంది ఎమ్మెల్యేలు టచ్ ఉన్నారని చెబుతున్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గొర్రెల మంద ..తోడేళ్లలా కొట్టుకుపోతామని అనుకుంటున్నావా..? చిటికె కాదు.. మిద్దెక్కి డప్పు కొట్టు.. నీ దగ్గర ఎవరు ఉంటరో చూడు. కాపలా ఉంది ఇక్కడ రేవంత్ రెడ్డి.. ప్రయత్నం చేసి చూడు.. మా ఎమ్మెల్యేలను కంచె వేసి కాపాడుకుంటాం.. ఇక్కడున్నది రేవంత్ రెడ్డి.. హైటెన్షన్ వైర్ రేవంత్ రెడ్డి ఉన్నాడు ఇక్కడ.. వచ్చి ముట్టుకో.. కాకిలా మాడిపోతావ్. ఈ సాయంత్రానికి నీ దగ్గర ఎంత మంది ఉంటారో లెక్క పెట్టుకో.100 రోజుల్లో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారు. ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంచాం. 500 రూపాయలకే ఆడబిడ్డలకు సిలిండర్ ఇస్తున్నాం. ఈ ప్రభుత్వం ఆడబిడ్డల ప్రభుత్వం. ఆడబిడ్డలను ఆదుకుంటాం. ఇందిరమ్మ రాజ్యంలో మూడు నెలల్లో 30వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. మక్తల్, నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని తీసుకువచ్చాం. ఉమ్మడి జిల్లాలో అనేక విద్యాసంస్థలను తీసుకువచ్చాం.పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు 30వేల కోట్లు కేంద్రం నుంచి రాబట్టడానికి ఒత్తిడి తీసుకువచ్చాం. పాలమూరులో కాంగ్రెస్ ను ఓడించాలని గద్వాల నుంచి దొరసాని బయలుదేరింది. మీ గద్వాల గడీల ముందు బానిసలుగా బతకదల్చుకోలేదు. మీ జాతకం, రంగు, నీతి, జాతి మాకు తెలుసు. మిమ్మల్ని పండబెట్టి తొక్కి మా అభ్యర్థిని కాంగ్రెస్ కార్యకర్తలు పార్లమెంటుకు పంపిస్తారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా ఉన్న చిన్నారెడ్డిని ప్లానింగ్ కమిషన్ చైర్మన్ ను చేశాం. జిల్లా నాయకులకు గుర్తింపునిచ్చాం. ఆగస్టు 15 లోగా ముదిరాజ్ బిడ్డను మంత్రిని చేసే బాధ్యత నాది. పార్లమెంటులో కొట్లాడి వర్గీకరణ సాధించే బాధ్యత మాది. 30 ఏళ్ల వర్గీకరణ సమస్యకు శాశ్వతంగా పరిష్కారం చూపించే బాధ్యత మాది.పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా, సమస్యలు పరిష్కారం కావాలన్నా ఇద్దరు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి. ఇక్కడే పుట్టినా, పెరిగినా, పోయినా ఇక్కడి మట్టిలో కలిసిపోతా. నల్లమల బిడ్డగా పాలమూరుపైన నాకు ఉన్న దుఖం ఎవరికైనా ఉంటుందా? నేను పాలమూరు బిడ్డను.. అభివృద్ధి చేసే బాధ్యత నాది. పార్లమెంటులో మన బిడ్డ ఉండాలి.. ఆలోచించండి. నాలుగున్నరేళ్లు ఇంకా అధికారంలో ఉంటాం. పదేళ్లు అధికారంలో ఉన్నా మోడీ దగ్గరకు వెళ్లి బీజేపీ నేతలు పాలమూరు రంగారెడ్డికి ఎందుకు జాతీయ హోదా తీసుకురాలేదు. డీకే అరుణ గెలిచినా జిల్లాకు ఏమీ ఉపయోగం ఉండదు.పదేళ్లు ఏమీ చేయని బీజేపీ, బీఆర్ఎస్ లకు ఎందుకు ఓటేయాలి? అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు కాకముందే అన్నీ చేయాలంటున్నారు. డిసెంబర్ లో కేడీని బొందపెట్టినం.. మోడీకి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి. బీజేపీ, బీఆర్ఎస్ దొంగదెబ్బ తీయడం కోసం వెనకాల ఒకటయ్యారు. మహబూబ్ నగర్ లో ఎలాగైనా గెలుస్తాం. అయినా నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి.. గల్లీ నుంచి కేడీ వచ్చినా, ఢిల్లీ నుంచి మోదీ వచ్చినా ఈ గడ్డ మనది..మీ బిడ్డకు దేశం నలుమూల నుంచి పిలుపు వస్తుంది. దేశంలో మన గడ్డ గౌరవాన్ని పెంచుతా. మహబూబ్ నగర్ లో లక్ష మెజారిటీకి ఒక్క ఓటు కూడా తగ్గొద్దు. నాగర్ కర్నూల్ లో కూడా కాంగ్రెస్ అభ్యర్థికి లక్ష మెజారిటీ రావాలి. రాష్ట్రంలో 14 సీట్లు గెలిపించాలి" అని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.



## ఫేక్ న్యూస్ షేర్ చేయొద్దు...

# జైలుకు పోతారు

### ఉప ముఖ్యమంత్రి భట్టి

**టీ మీడియా, ఏప్రిల్ 19, హైదరాబాద్:** సోషల్ మీడియాలో తప్పుడు వార్తలతో ప్రచారం చేస్తున్నారు.. అలాంటి వారిపై కేసులు పెడతామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఫైర్ అయ్యారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలని, ప్రజలు కూడా సరైన నిర్ణయం తీసుకోవాలంటే వాస్తవాలు తెలుసుకోవాలన్నారు. ప్రజలను ఆందోళన కలిగించే ప్రచారం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ, రూ.7 వేల కోట్ల బ్యాలెన్స్ ఉంది అంటున్నారు బీఆర్ఎస్ వాళ్లు.. కానీ అప్పటికే ఖజానాలో 3960కోట్లు లోటు ఉందని తెలిపారు. రూ. 7 వేల కోట్లు ఎవరు తిన్నారు.. ఎటు పోయాయి.. ఎవరి అకౌంట్ లోకి పోయాయి? అని భట్టి ప్రశ్నించారు. వాస్తవాలు కప్పిపుచ్చి తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. నాలుగు నెలల్లో మేము రూ.26 వేళా కోట్ల అప్పులు కట్టినామన్నారు. రుణమాఫీ వంద రోజుల్లో చేస్తాం అని తాము ఎప్పుడూ అనలేదని అంటూ త్వరలోనే రుణమాఫీ చేస్తామని అన్నారు.

### ఆర్థిక పరిస్థితిపై చర్చకు సిద్ధం

రూ.3927 కోట్ల పవర్ సబ్సిడీ చెల్లించినట్టు ఉప ముఖ్యమంత్రి భట్టి చెప్పారు. డైట్.. మధ్యాహ్నం భోజనం నిధులు.. మహిళా సంఘాలకు నిధులు ఇచ్చామన్నారు. ఆర్థిక పరిస్థితిపై చర్చకు తాను సిద్ధమన్నారు. మార్చి నుంచి 15673 మెగావాట్ల డిమాండ్ వచ్చిందని, అయినా.. కట్ లేకుండా పవర్ అందించామని క్లారిటీ ఇచ్చామన్నారు. ఏప్రిల్.. మే నెలల్లో కూడా పవర్ డిమాండ్ ఎంత పెరిగినా.. అందుబాటులో ఉంచాం విద్యుత్ అన్నారు. ఎన్టీపీసీ నుండి విద్యుత్జ్ ఉత్పత్తి చేసి వినియోగదారులకు అందిస్తే.. 8 నుండి 9 రూపాయల యూనిట్ ఖర్చు అవుతుందన్నారు. కానీ, సోలార్ పవర్ పెడితే.. 5 రూపాయలకే వచ్చే 25ఏళ్లకు సప్లై చేస్తాం అంటున్నాయని, అధిక రేటు ఎందుకు పెట్టినట్టు అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ వ్యవహారం పైశాచికతత్వం ఉందన్నారు. రూ. 20 కి యూనిట్ విద్యుత్ కొన్నదని అన్నారు. గ్రీన్ పవర్ ని రాష్ట్రానికి తక్కువ ధరకు అందిస్తామన్నారు.

### అయిదేళ్లూ పరిపాలిస్తాం..

సమస్యలు పరిష్కారం చేసే తమ ప్రభుత్వం ఉండదని అంటున్న కేసీఆర్, త లకిందులు తప్పస్సు చేసినా అయిదేళ్లు సుస్థిరంగా ప్రజాపాలన సాగిస్తామన్నారు భట్టి . %=% ట్యాక్స్.. %దీ% ట్యాక్స్ పై విపక్షాల ఆరోపణలపై డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ తన లాంటి వాళ్లు తపనతో రాష్ట్రాన్ని నిర్మించే పనిలో ఉన్నామన్నారు. తమ లాంటి వాళ్ళను అడ్డుకోవడానికి కొందరు కుట్ర దారులు ఆర్ ట్యాక్స్.. బిట్యాక్స్ అని ఆరోపిస్తున్నారని తెలిపారు. ఎస్ ఎల్ బి సి ని పదేళ్ళలోకెసిఆర్ అసలు పట్టించుకోలేదని అంటూ తాము డిండి.. నక్కల గండి లాంటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. 10 లక్షల కోట్లు ఇచ్చామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాటలకు బట్టి కౌంటర్ ఇచ్చారు. నిజంగా తెలంగాణ మీద ప్రేమ ఉంటే.. ఖమ్మంలో 2 లక్షల ఎకరాల భూమి ఏపీకి ఇచ్చారని ,దానిని ఆర్టినెన్స్ తెచ్చి ఆ భూములు తెలంగాణకు తిరిగి ఇవ్వలన్నారు. .. 10 ఏండ్లలో 10 లక్షల కోట్లు ఇచ్చామని చెప్పడం సరికాదంటూ రాష్ట్ర వాటా గా వచ్చిన డబ్బు 3 లక్షల 70 వేల 235 కోట్లు అని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ అత్యంత ప్రమాదకరమని, ఆర్థిక ప్రయోజనాల కోసం పౌరుల జీవితల్లోకి చొరబడ్డారని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ లో చాలా మంది బ్లాక్ మెయిల్ చేశారని.. ఫోన్ లు విని బ్లాక్ మెయిల్ చేస్తున్నారు అనేది తప్పు కాదా? అని ప్రశ్నించారు.



## 22 నుంచి కేసీఆర్

# బస్సు యాత్ర

**టీ.మీడియా, ఏప్రిల్ 19, హైదరాబాద్:** పార్టీకి పూర్వ వైభవమే లక్ష్యంగా, పార్లమెంట్ ఎన్నికల్లో విజయ ఢంకా మోగించాలనే లక్ష్యంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. వరుస బహిరంగ సభలు ఏర్పాటు చేస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నారు. ఇక ఇటీవల మెదక్ జిల్లా నుస్తులాపూర్ లో జరిగిన బహిరంగ సభలో కేసీఆర్ సీఎం రేవంత్ పై తీవ్రంగా ఫైర్ అయ్యారు. తెలంగాణ ఉద్యమం నాటి కేసీఆర్ ను ప్రజలు మళ్లీ చూడబోతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలోనే ప్రచారంలో జోష్ పెంచేందుకు, అభ్యర్థుల్లో ఉత్సాహాన్ని నింపేందుకు బస్సు యాత్రలు చేయాలని కేసీఆర్ నిర్ణయించారు. ఇందులో భాగంగానే తాజాగా బస్సు యాత్ర షెడ్యూల్ ను బీఆర్ఎస్ పార్టీ విడుదల చేసింది. ఈనెల 22వ తేదీ నుంచి మే 10వ తేదీ వరకు బస్సు యాత్ర షెడ్యూల్ ఖరారైంది. కాంగ్రెస్, బీజేపీ వైఫల్యాలను ఎత్తిచూపడంతో పాటు బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన కార్యక్రమాలు, వాటి ద్వారా కలిగిన లబ్ధిని ప్రజలకు వివరించేలా ప్రచారం కొనసాగించనున్నట్లు సమాచారం. యాత్రకు సంబంధించిన ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి.

# రాహుల్ వ్యాఖ్యలను ఖండించిన బృందాకరత్



**టీ.మీడియా, ఏప్రిల్ 19, న్యూఢిల్లీ :** కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌పై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రకటనను ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకరత్ కోరారు. ఈ అంశంలో కాంగ్రెస్ అధిష్టానం జోక్యం చేసుకోవాలని సూచించారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలు అనైతికం, దిగ్భ్రాంతికరం, సిగ్గుచేటని అన్నారు. శుక్రవారం కొచ్చిలో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. కేరళలోని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వానికి నేతృత్వం వహిస్తున్న విజయన్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) చర్యలు తీసుకోవాలని వ్యాఖ్యానించడం కాంగ్రెస్ నేతకు తగదని అన్నారు. ముఖ్యంగా ప్రతిపక్షనేతలు లక్ష్యంగా కేంద్ర దర్యాప్తు సంస్థలు ఇడి, ఆదాయపన్ను శాఖ (ఐటి), సిబిఐ దాడులు చేస్తున్న సమయంలో రాహుల్ వ్యాఖ్యలు ఆక్షేపణీయమని ఆమె అన్నారు. దేశంలో లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న సమయంలో ఇద్దరు ముఖ్యమంత్రులను (కేజ్రీవాల్, హేమంత్ సోరెన్) ఇడి అరెస్ట్ చేయడాన్ని గతంలో సిపిఎం ఖండించిందని బృందాకరత్ పేర్కొన్నారు. అలాగే పార్లమెంట్ నుండి రాహుల్ గాంధీని బహిష్కరించడం, కాంగ్రెస్ ఖాతాలను ఫ్రీజ్ చేయడం, గాంధీ కుటుంబం మొత్తాన్ని అవినీతిపరులను చేసే యత్నాలను సిపిఎం తీవ్రంగా వ్యతిరేకించిందని గుర్తు చేశారు. గాంధీ కుటుంబసభ్యులను అరెస్ట్ చేయాలని సీపీఐ(ఎం) ఎప్పుడూ డిమాండ్ చేయలేదని స్పష్టం చేశారు. సిపిఎం సూత్రప్రాయమైన నిబంధనలకు కట్టుబడి, స్థిరమైన వైఖరిని అవలంబించిందని ఆమె అన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, జార?ండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ల అరెస్టును ఇండియా కూటమి సంయుక్తంగా ఖండించిందన్నారు. ఇండియా కూటమి నేత అయిన రాహుల్ గాంధీ వ్యాఖ్యలు ఆందోళనకరమని అన్నారు. ఈ అంశాన్ని కాంగ్రెస్ అధిష్టానం పరిశీలించాలని ఆమె కోరారు. దేశంలో ప్రతిపక్ష పార్టీలు లేకుండా చేసేందుకు మోడీ ప్రభుత్వం అన్ని అధికారాలను వినియోగిస్తోందని మండిపడ్డారు. రాజ్యాంగ విలువలను కాపాడేందుకు, బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ల నుండి దేశాన్ని కాపాడేందుకు సిపిఎం ఇండియా కూటమిలో చేరాలని నిర్ణయించుకుందని అన్నారు. విచారణ జరుగుతున్న సమయంలో విజయన్ కుమార్తె వీణ అంశంపై రాహుల్ వ్యాఖ్యానించడం సరికాదని బృందాకరత్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల కోసం పార్లమెంటులో తమ గళాన్ని వినిపించడంలో యుడిఎఫ్ ఎంపిలు విఫలమయ్యారని మండిపడ్డారు.

# ముందుకు సాగని కూరగాయల మార్కెట్ నిర్మాణం

- ముని్సపల్ అధికారుల నిర్లక్ష్యంతో కోట్ల రూపాయల ప్రజాధనం వృధా
- ఎమ్మెల్యే చొరవ చూపాలని కాలనీ ప్రజల డిమాండ్



**టీ మీడియా, జులై 19, వనపర్తి బ్యూరో:**
వనపర్తి జిల్లా కేంద్రంలోని 21 వార్డ్ హరిజనవాడలో కందకంలో నిర్మిస్తున్న సమీకృత కూరగాయల మార్కెట్ నిర్మాణ పనులు పునాదితోనే నిలిచిపోయాయి. కాంట్రాక్టర్ల అలసత్వం, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో కోట్ల రూపాయల ప్రజాధనం వృధాగా మారి ఆరు సంవత్సరాలుగా అసంపూర్తిగా నిర్మించిన షెడ్లు అసంఘిక కార్యక్రమాలకు అండగా మారాయి. దాదాపు కోటి 26 లక్షల నిధులతో మొత్తం 143 షాపులను నిర్మించవలసి ఉండగా కాంట్రాక్టర్ పునాది పిల్లర్ దశ వరకు పూర్తి చేసి బిల్లులు రావడం లేదని పనులు నిలిపివేశారు. దాంతో ఇప్పుడు అసంపూర్తిగా నిర్మించి వదిలేసిన షెడ్లు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారాయి. నిత్యం మందు బాబులు ఆగడాలు పెరగడంతో చుట్టుపక్కల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. పిచ్చి మొక్కలు పెరిగి కుక్కలు పందులు పాములుతో చుట్టుపక్కల ఉండే ప్రజలకు ఇబ్బంది కరంగా మారింది. జిల్లా కేంద్రం విస్తరిస్తున్న సరైన కూరగాయల మార్కెట్ లేకపోవడం వల్ల రోడ్లపై ప్రజలు వ్యాపారం చేసేవారు. జిల్లా ఏర్పడ్డాక మొదటిసారిగా కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన శ్వేతా మహంతి 2018లో మార్కెట్ నిర్మాణానికి పునాది వేశారు. గాంధీ చెక్ హరిజనవాడ ప్రాంతంలో 16, 21 వ వార్డులను అనుసరించి ఉన్న కందకం పిచ్చి మొక్కలు చెట్లతో వృధాగా ఉండడంతో ఉపయోగంలోకి తీసుకురావాలని అక్కడ ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించి కోటి 26 లక్షలు నిధులు మంజూరు చేస్తే మొదట 23 షాపులను నిర్మించారు. కలెక్టర్ బదిలీ కావడంతో మార్కెట్ ప్రారంభానికి నోచుకోలేదు. అనంతరం హాలో అప్పటి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కందక ప్రాంతాన్ని పూర్తిగా వినియోగంలోకి తీసుకురావాలని ఉద్దేశంతో కూరగాయల మార్కెట్ తో పాటు మాంసం దుకణాలు సైతం ఏర్పాటు చేయాలని ఎస్సీ ఎస్టీ నిధుల ద్వారా ఐదు కోట్లను మంజూరు. చేయించారు. 2021లో అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా పూజ చేసి పనులు ప్రారంభించారు. మొత్తం 143 షాపులో నిర్మించవలసి ఉండగా ఇంతవరకు పూర్తి కాలేదు. ఇప్పుడు ఈ స్థలంలో బహిర్గత మలవిసర్జనకు వాడుతున్నారు. పిల్లర్లకు వేసిన సీకులను దొంగల ఫాలు అవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే పనులు చేపట్టి త్వరగా పూర్తి చేయాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. మిగిలిపోయిన సమీకృత మార్కెట్ యార్డు, మారెమ్మ కుంట మార్కెట్ యార్డు, పనులు పూర్తి చేయండి ఇప్పటికేనా ప్రజలు నూతన ఎమ్మెల్యే మెగా రెడ్డి పనులు పూర్తి చేసి ప్రజలచేత మన్ననలు పొందాలని ప్రజలు కోరుకుంటున్నారు. సరేనా మార్కెట్ యార్డ్ లేకపోవడం వలన వ్యాపారస్తులు రోడ్లపైన చలికి, వానకు, ఎండకు ఇబ్బందులు పడుతూ వ్యాపారం చేసి తమ జీవనం సాగిస్తున్నారు. తక్షణమే ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ మార్కెట్ యార్డ్ సందర్శించాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.



# సీఎం రేవంత్ జాగ్రత్త..నీ పక్కన భస్మాసురుడు చేరాడు

- బీఆర్ఎస్ నేతలు వార్నింగ్

**టీ మీడియా, ఏప్రిల్ 19 వరంగల్ :**
పశ్చిమ నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య, మాజీ ఎమ్మెల్యేలు ధర్మారెడ్డి, వినయ్ భాస్కర్, ఇతర నేతలు పాల్గొన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో క్యాడర్ కు దిశానిర్దేశం చేశారు. కడియం శ్రీహరి టార్గెట్ గా బీఆర్ఎస్ నేతలు నిప్పులు చెరిగారు. తీవ్ర వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు. కడియం శ్రీహరి అహంకారానికి బ్రాండ్, అవినీతికి బ్రాండ్ అని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ధ్వజమెత్తారు.వెన్నుపోటు రాజకీయాలకు బ్రాండ్. పచ్చటి చేల్లలో దొబ్బితిని వెచ్చగా ఉండే చోట పండే దొంగ కడియం శ్రీహరి. పంతులు తప్పు చేస్తే పిల్లలు రౌతులతో కొట్టారు.. ఈ ద్రోహికి ప్రజలు ఓట్లతో బుద్ధి చెప్పాలి. ఇలాంటి ద్రోహి ప్రజాప్రతినిధి అయితే ప్రజలకు కీడు జరుగుతుంది. రాజకీయ భిక్ష పెట్టిన %చీక్మ%కు పోటు పొడిచారు. నువ్వు నిజాయితీపరుడివి అయితే ఈరోజే రాజీనామా చెయ్యి. బీఫాం తెచ్చుకొని నిలబడాలి. నువ్వే నిలబడితే నీ బలం ఏంటో తెలుస్తుంది. దమ్ముంటే రా. దళిత ఉద్యమాన్ని చీల్చడానికి కూడా ప్యాకేజ్ తీసుకున్న చరిత్ర నీది" అని దాస్యం వినయ్ భాస్కర్ ఫైర్ అయ్యారు.
మీసం తిప్పి తొడగొట్టి కడియం శ్రీహరికి రాజయ్య సవాల్..
నమ్మకద్రోహం చేసిన కడియం నీ అంతుచూస్తా. నిన్ను భూస్థాపితం చేయడమే నా లక్ష్యం. రా చూసుకుందాం.. నువ్వు రాజీనామా చేసి రా. ఇద్దరం పోటీ చేసి తేల్చుకుందాం. తెలుగు రాష్ట్రాలన్నీ మన ఇద్దరి కోసమే ఎదురు చూస్తున్నాయి. నాకు నేనుగా.. రాజకీయ ఆత్మహత్య చేసుకునేలా చేసిన దుర్మార్గుడు కడియం. రేవంత్ రెడ్డి అభయహస్తం అంటున్నాడు. కానీ కడియం శ్రీహరి లాంటి భస్మాసురుడు పక్కన చేరాడు జాగ్రత్త. నాకున్న పని కేవలం నిన్ను తొక్కడే. దళిత ద్రోహి.. కల్నాయక్ కడియం శ్రీహరి. నమ్మకద్రోహి.. డిక్టేటర్.. గుంటనక్క. కడియం శ్రీహరిని ఇక్కడ తొక్కితే పాకిస్తాన్ లో తేలాలి.



## కార్పొరేట్ బిడ్డకు...కార్మిక బిడ్డకు మధ్య పోటీ

- కొప్పుల ఈశ్వర్

**టీ మీడియా, ఏప్రిల్ 19,పెద్దపల్లి :**
పార్లమెంట్ స్థానానికి కార్మిక బిడ్డకు.. కార్పోరేట్ బిడ్డకు మధ్య పోటీ జరగనుందని బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. శుక్రవారం పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ%ొ% కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు అమలుకు సాధ్యం కానీ హామీలను ఇచ్చి ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చిందన్నారు.నాలుగు నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ అంటే ప్రజలు ఛీ కొడుతున్నారని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను పార్లమెంట్ కు పంపిస్తే ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. వేల కోట్ల రూపాయల అభ్యర్థితో నిరుపేదనైన తాను తలపడుతున్నానని ప్రజలు తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు దుర్గం చిన్నయ్య, కోరుకంటి చందర్, దాసరి మనోహర్ రెడ్డి, నాయకులు మేకల మల్లేశంతో పాటు పలువురు పాల్గొన్నారు.

## వారసత్వ సంపదను ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలి

**టీ మీడియా, ఏప్రిల్ 19, వనపర్తి బ్యూరో :**




ప్రపంచ వారసత్వ దినోత్సవం (అంతర్జాతీయ చారిత్రిక కట్టడాల దినోత్సవం) పురస్కరించుకొని గురువారం రాజా రామేశ్వరరావు పాలిటెక్నిక్ భవనాన్ని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ సందర్శించారు. ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ వారసత్వ సంపద దేశానికి ఎప్పటికీ గర్వకారణం. ఆ సంపద దేశానికి గుర్తింపు నిస్తుంది. వాటిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. సాంప్రదాయాలు, చారిత్రక కట్టడాలు,నిర్మాణాలు పదికాలాల పాటు పదిలంగా కాపాడుకునే విధంగా, భౌగోళికంగా అనేక విభిన్న పరిస్థితులున్న.. భిన్నత్వంలో ఏకత్వం గల మన దేశంలో ప్రజాస్వామ్య, లౌకిక విధానాన్ని గౌరవించి, ఆచరించే విధంగా ప్రాథమిక హక్కులు, బాధ్యతలు ప్రసాదించారు. దీనికి కటుబడే అంతా వారసత్వ సంపదను ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలి. రాజా రామేశ్వరరావు పాలిటెక్నిక్ భవనాన్ని కాపాడడానికి మూడు సంవత్సరాలుగా చేస్తున్న పోరాటం ఫలించి గత ప్రభుత్వంలో 22 కోట్లు మంజూరు కావడానికి స్వాగతిస్తూ వచ్చిన ప్రభుత్వం జీవో నెంబర్ మార్చి మళ్లీ 22 కోట్లు ఇవ్వడానికి కూడా స్వాగతిస్తున్నాము. కానీ ఇంతవరకు ప్రారంభం కానీ పనుల వల్ల రాబోకాలంలో ఆ భవనానికి జరిగే నష్టం ఊహించనిది కనుక వెంటనే ప్రారంభించి భవనాన్ని కాపాడాకోవాలని అఖిలపక్ష ఐక్యవేదిక కోరుతుంది.గురువారం ప్రపంచ వారసత్వ కట్టడాల దినోత్సవ సందర్భంగా, పాలిటెక్నిక్ కలాశాలకు చేరుకొని అక్కడి కట్టడాలను పరిశీలించి శాంక్షన్ అయిన 22 కోట్ల నిధులను వెంటనే పిలిచి భవనం మరమ్మత్తు వెంటనే ప్రారంభించాలని పాలిటెక్నిక్ భవనాన్ని కాపాడాలని అఖిలపక్ష ఐక్య వేదిక కోరింది. అలాగే గతంలో ఉన్న పాలిటెక్నిక్ హాస్టల్ భవనాలను మరమ్మత్తులు చేసి కొత్త భవనం ప్రారంభం అయ్యే వరకు విద్యార్థులకు ఆ పాత భవనాలను కేటాయించాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తున్నది. ఎందుకంటే తెలంగాణలోనే అతిపెద్దదైన వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు వసతి గృహాలు లేక బయట మూడువేల నుండి 5000 వరకు జల్లించి ప్రైవేటు వసతి గృహాలలో ఉండ డాన్ని ఖండిస్తున్నాము. వచ్చే అకాడమీక్ ఇయర్లో విద్యార్థులను వసతి గృహాలకు అనుమతి ఇవ్వాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తున్నది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సతీష్ సతీష్ యాదవ్ తో పాటు శివకుమార్, భాస్కర్ , దేవేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలోకి పలువురు వైసిపి నాయకులు

**టీ మీడియా, ఏప్రిల్ 19, మహానంది:**



మహానంది మండలంలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. శుక్రవారం కర్నూలు జిల్లా ఆలూరు చంద్రబాబు నాయుడు బహిరంగ సభలో, శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో, మహానంది మండలం సీతారామాపురం గ్రామానికి చెందిన,మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశశ్విని,సీతారామాపురం గ్రామ సర్పంచ్ బుడ్డారెడ్డి తేజస్విని, వైసిపి నాయకులు బుడ్డా రెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ ,రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ బసిరెడ్డి నాగభూపాల్ రెడ్డి,మహానంది దేవస్థానం మాజీ ధర్మకర్త గంగిశెట్టి మల్లికార్జున రావు, మా రెడ్డి జయరాం,పలువురు వైఎస్ఆర్సిపి పార్టీని వీడి, తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరిని తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ కండువాలు కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి, శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త బన్నూరి రామలింగారెడ్డి, మహానంది మండల టిడిపి అధ్యక్షుడు ఉల్లి మధు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అన్ని విధాలుగా అండగా ఉంటుంది

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి



**టీ మీడియా, ఏప్రిల్ 19, వనపర్తి బ్యూరో :**
రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు రంగాపూర్ గ్రామస్తుడు మరణించడం జరిగింది. మరణించిన వార్త తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి . మృతదేహన్ని చూసి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని ఓదార్చడం జరిగింది. వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటుంది అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వారి వెంట పాల్గొనడం జరిగింది.



## ప్రజా సేవ చేసేందుకే రాజకీయాల్లోకి

- కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీ నామినేషన్ దాఖలు

**టీ మీడియా, ఏప్రిల్ 19,పెద్దపల్లి:**
ప్రజా సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ తెలియజేశారు. శుక్రవారంలి నామినేషన్ పత్రాలను జిల్లా ఎన్నికల అధికారి ముజామిల్ ఖాన్ కు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ తన తాత వెంకటస్వామి, తండ్రి వివేక్ 40 ఏళ్లు గా రాజకీయాల్లో ఉండి ఈ ప్రాంత ప్రజలకు ఎనలేని సేవలందించారన్నారు.ఉపాధి లేక పార్లమెంటు పరిధిలోని యువత దుర్భర జీవితం గడుపుతున్నారని, మహిళలు కనీసం మరుగుదొడ్లు లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో అభివృద్ధి నోచుకోలేదన్నారు. ఎంపీగా అవకాశమిస్తే 24 గంటలు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. యువతకు ఉపాధి కల్పించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. నిరుపేదల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని తమ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. వంశీకృష్ణ వెంట ఎమ్మెల్యేలు విజయరామనారావు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే చిన్నయ్య తో పాటు పలువురు ఉన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..

**టీ మీడియా, ఏప్రిల్ 19, హైదరాబాద్:**



పార్లమెంట్ ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీకి మరో బిగ్ షాక్ తగలనున్నట్లు తెలుస్తోంది. తాజాగా ఇవాళ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. అయితే ప్రకాష్ గౌడ్ రేపు తన ముఖ్య అనుచరులతో కలిసి పార్టీలో చేరతానని సీఎం రేవంత్ రెడ్డికి తెలిపారు.యితే గత కొన్ని రోజుల నుంచి ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ లో చేరతారని ప్రచారం జరుగుతోన్న విషయం తెలిసిందే. అయితే మాజీ సీఎం కేసీఆర్ తమ పార్టీతో 20 మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని కామెంట్ చేసిన కొన్ని గంటల్లోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరనుండటం సంచలనంగా మారింది.

## బీఆర్ఎస్ పార్టీ నామినేషన్ దాఖలులో పాల్గొన్న మాజీ మంత్రి

**టీ మీడియా, ఏప్రిల్ 19, వనపర్తి బ్యూరో :**




నాగర్ కర్నూలు పార్లమెంట్ బి.అర్.యస్ అభ్యర్థి అర్.యస్ ప్రవీణ్ కుమార్ తన నామినేషన్ రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఐపీఎస్ అధికారిగా మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్న ప్రవీణ్ కుమార్ మన అభ్యర్థి కావడం నియోజకవర్గ ప్రజల అదృష్టమని అన్నారు.వారి నామినేషన్ రుసుము కూడా ఆయన అభిమానులు ఒక్కో రూపాయి చొప్పున అందించి మీ గెలుపులో మా భాగస్వామ్యం వుండాలని కోరుకున్నారంటే వారి సమర్థత మనకు అర్థం అవుతుంది.మన ప్రాంత సమస్యలు పార్లమెంట్లో ప్రస్తావించి మన గొంతుక ప్రవీణ్ కుమార్ నీ భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ నామినేషన్ కార్యక్రమములో మాజీ ఎం.ఎల్. ఎలు జైపాల్ యాదవ్, మర్రి.జనార్దన్ రెడ్డి, గువ్వల.బాలరాజు, నియోజకవర్గ కో.ఆర్డినేటర్ అభిలాష్ రావు,మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్ పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన చల్లా వంశీచందర్ రెడ్డి

**టీ, మీడియా ఏప్రిల్ 19 వనపర్తి బ్యూరో:**



మహబూబ్ నగర్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి గారి నామినేషన్ పత్రాలను కలెక్టర్ కార్యాలయంలో దాఖలు చేయడానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు,మహబూబ్ నగర్ మెట్టుగడ్డ నుంచి భారీ ఎత్తున ర్యాలీగా బయలుదేరి అనంతరం తెలంగాణ చౌరస్తాలో కార్నర్ మీటింగ్ ప్రసంగించారు,అనంతరం మక్తల్ శాసనసభ్యులు శ్రీ వాకిటి శ్రీహరి ముదిరాజ్ పులస చేప బహుకరించారు, అనంతరం కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యేలు, యెన్నం శ్రీనివాసరెడ్డి, మధుసూదన్ రెడ్డి, పర్ణిక రెడ్డి, వాకిటి శ్రీహరి, శ్రీ చల్లా వంశీ చందర్ రెడ్డి గారి నామినేషన్ కు భారీ ఎత్తున పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

- ఎంపీ అభ్యర్థి నీలం మధు



**టీ మీడియా, ఏప్రిల్ 19,మెదక్ :**
పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ శుక్రవారం పటాన్ చెరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో రామచంద్రపురం పట్టణానికి చెందిన మాజీ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు అవినాష్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. అవినాష్ గౌడ్ ఇంటికి వెళ్లిన నీలం మధు ని ఆయన సన్మానించారు. పార్లమెంట్ ఎన్నికలలో మెదక్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసేందుకు కృషి చేయాలని అవినాష్ గౌడ్ ని ఈ సందర్భంగా నీలం మధు కోరారు.



## కాంగ్రెస్‌లో చేరిన బీజేపీ మాజీ ఎంపీ రవీంద్రనాయక్

**టీ మీడియా, ఏప్రిల్ 19, హైదరాబాద్:**
తెలంగాణ రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికలకు ముందు బీజేపీకి బిగ్ షాక్ తగిలింది. ఇవాళ బీజేపీ మాజీ ఎంపీ రవీంద్ర నాయక్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. రవీంద్ర నాయక్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా సీఎం కండువా కప్పి రవీంద్ర నాయక్ ను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఇదిలా ఉండగా రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఇవాళ సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. అయితే ప్రకాష్ గౌడ్ రేపు తన ముఖ్య అనుచరులతో కలిసి పార్టీలో చేరతానని సీఎం రేవంత్ రెడ్డికి తెలిపారు.

## ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

**టీ,మీడియా, ఏప్రిల్ 19, వనపర్తి బ్యూరో:**



మక్తల్ నియోజకవర్గ శ్రీ వాకిటి శ్రీహరి ఎమ్మెల్యే సమక్షంలో ఆత్మకూరు, అమరచింత కు చెందిన టిఆర్ఎస్,భాజపా నాయకులు పిఎసిఎస్ గాడి కృష్ణమూర్తి, పి ఎస్ ఎస్ డైరెక్టర్ మూలమల్ల సహదేవుడు,పెద్ద వెంకటన్న, చాపత్త శీను, జాంగిర్,బండరాజు,మరో 30 మంది కాంగ్రెస్ పార్టీలో చేరినారు రానున్న పార్లమెంట్ అభ్యర్థి చల్ల వంశీచందర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు,కాంగ్రెస్ నాయకులు, టిపిసిసి అధ్యక్షులు కల్లుగీత కార్మిక రాష్ట్ర అధ్యక్షులు, కేశం నాగరాజు గౌడ్, మండల మాజీ అధ్యక్షులు ఎండి రహమతుల్లా, రైచూర్ పరమేష్, నల్గొండ శీను, తులసి రాజ్ యాదవ్, బంగారు భాస్కర్, తాండూర్ సుదర్శన్ శెట్టి, ఎస్టిడి శీను, సాయి రాఘవ, రఘు గౌడ్ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, శారద శివకుమార్, అనిత, తదితరులు పాల్గొన్నారు

## నూతన గృహ ప్రవేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**టీ మీడియా ఏప్రిల్ 19 చిన్నంబావి:**



మండల పరిధి లోని పెద్దామార్ గ్రామానికి చెందిన కొప్పునూర్ సింగల్ విండో చైర్మన్ భగ్గారి నరసింహ రెడ్డి,ఆహ్వానం మేరకు పెద్దామార్ గ్రామం లో వారి నూతన గృహ ప్రవేశ పూజా కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు మాజీ జడ్పీటీసీ కృష్ణ ప్రసాద్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర రెడ్డి,లు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో కొప్పునూరు గ్రామ మాజీ సర్పంచ్ జంగ బిచుపల్లి యాదవ్,వడ్డెమాన్ బిచ్చన్న,తదితరులు పాల్గొన్నారు.

## కామేశ్వరి అమ్మవారికి వెండి కాసుల హారం విరాళం

**టీ మీడియా, ఏప్రిల్ 19, మహానంది:**




మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి దేవి అమ్మవారికి భక్తులు 59 గ్రాముల బరువు గల, బంగారు పూత కలిగిన వెండి కాసుల హారం భక్తితో విరాళంగా అందజేశారు. శుక్రవారం మహానంది గ్రామానికి చెందిన విశ్రాంత వీఆర్వో కే.సత్యనారాయణ దంపతులు 59 గ్రాముల బరువు గల, బంగారు పూత కలిగిన వెండి కాసుల హారం ఆలయ ఏఈఓ మధుకు అందజేయగా, వారిని అభినందించి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ఇసుక లారీ పట్టివేత... కేసు నమోదు

**టీ.మీడియా, ఏప్రిల్ 19, జోగులాంబ గద్వాల :**



జిల్లా ఉండవెల్లి మండల పరిధిలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీని పుల్లూరు చెక్ పోస్టు వద్ద ఉండవెల్లి పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. డ్రైవర్ నరసింహ కర్నూలు నుంచి హైదరాబాద్ కు జాతీయ రహదారి గుండా ఇసుక లారీ తరలిస్తుండగా పుల్లూరు చెక్ పోస్టు దగ్గర పోలీసులు తనిఖీలు చేయగా, ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు గుర్తించారు. ఇసుక లారీని ఉండవల్లి ఠాణాకు తరలించి డ్రైవర్ నరసింహపై కేసు నమోదు చేశారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

- విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి

**టీ మీడియా, ఏప్రిల్ 19, మహానంది:**



మహానంది మండలంలోని విద్యుత్ సబ్స్టేషన్లలో శనివారం కొన్ని గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మండల విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సబ్స్టేషన్లలో మరమ్మతులలో భాగంగా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## జెడ్పీటీసీ భర్తను బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేయాలి

- వృద్ధురాలిపై దాడి
- ప్రియురాలి భర్తను చంపడానికి ప్రయత్నించిన జెడ్పీటీసీ భర్త

**టీ మీడియా, ఏప్రిల్ 19, వనపర్తి బ్యూరో :**




ప్రియురాలు భర్తను చంపడానికి ప్రయత్నించిన పెబ్బేరు జెడ్పిటిసి భర్త పెద్దింటి వెంకటేష్ వారి తమ్ముళ్లపై పోలీస్ స్టేషన్లో శుక్రవారం ఫిర్యాదు చేసినట్టు బాధితుడు మరగల రాములు వారి కుటుంబ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల్లోకి వెళితే తన భార్యతో అక్రమ సంబంధం పెట్టుకోవడమే కాక నాతో సంసారం చేయకుండా జడ్పిటిసి భర్త అప్పటి బీఆర్ఎస్ అధికార పార్టీ అండదండలతో మా కుటుంబాన్ని చిన్నాభిన్నం చేశాడని ఈ విషయంలో గతంలో ఎన్నోసార్లు ఫిర్యాదు చేసిన మాపైన అక్రమ కేసులు పెట్టించాడని తెలిపారు. అంతేకాక శుక్రవారం ఉదయం నన్ను బైక్తో గుద్ది అత్యాయత్నం చేయడానికి ప్రయత్నించాడు. దీనికి మా కుటుంబ సభ్యులు అడ్డురాగా జడ్పిటిసి భర్త పెద్దింటి వెంకటేష్ తమ్ముళ్లు మా కుటుంబ సభ్యులను దూషించి వారిపై వేడి నీళ్లు చల్లి దాడి చేశారు. ఇనుపరాళ్ళతో కొట్టడం జరిగింది.నాకు బీఆర్ఎస్ నాయకుడు పెద్దింటి వెంకటేష్ తో ప్రాణహాని ఉందని ఫిర్యాదులో పేర్కొన్నానని తెలిపారు. ఇట్టి విషయాన్నీ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి దృష్టికి తీసుకెళతామని తక్షణమే బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు.

## నీలం మధు నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

- మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి

**టీ మీడియా,ఏప్రిల్ 19,జిన్నారం:**



మండలం బొల్లారం.మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ నామినేషన్ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా రానున్న సందర్భంగా బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఆటో యూనియన్ నాయకులు రేపు 7 గంటలకు పెద్ద ఎత్తున తరలి వెళ్లి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.



## నీలం మధుని గెలిపించుకుంటాం

- మర్యాదపూర్వం కలిసిన రజకులు

**టీ మీడియా, ఏప్రిల్ 19,సంగారెడ్డి:**

జిల్లారజకులంతా మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజు కి అండగా నిలబడి, పార్లమెంటు ఎన్నికలలో గెలిపించుకుంటామని సంగారెడ్డి నియోజకవర్గ రజకులు అభిప్రాయం పడ్డారు. శుక్రవారం చిట్కూల్ లోని ఎంపీ అభ్యర్థి క్యాంప్ ఆఫీసులో సంగారెడ్డి నియోజకవర్గంలోని కంది కొండాపూర్, సదాశివపేట, సంగారెడ్డి మండలంలోని రజకులంతా నీలం మధు ముదిరాజు గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ రజక సంఘం రాష్ట్ర కన్వీనర్ సిహెచ్ వెంకటేష్ ఆధ్వర్యంలో ఈ సందర్భంగా నీలం మధు గారిని సన్మానించి, సంపూర్ణ మద్దతును ప్రకటించారు. బిహెచ్ఎల్ మేడ్చల్ రజక సంఘం నాయకులు ఆంజనేయులు, పలువురు రజకులు పాల్గొన్నారు.

## నలభై ఏళ్ళ కలను సాకారం చేసిన గ్రామ యువత

- గుడి నిర్మాణం లో కీలక పాత్ర పోషించిన ప్రభుత్వ టీచర్ అక్బర్.
- 28 న గుడి ప్రతిష్ట కు నిర్ణయం

**టీ మీడియా,ఏప్రిల్ 19, చిన్నంబావి:**



మండలం లోని గడ్డ బస్వాపూర్ గ్రామం ఏర్పడి దాదాపు నలభై రెండు సంవత్సరాలు గడిచింది.కానీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లో గుడి లేని గ్రామం ఏదైనా వుంది అంటే అది గడ్డ బస్వాపూర్ గ్రామమే.ఈ విషయాన్ని గ్రహించిన గ్రామ యువత గత మూడు సంవత్సరాల క్రితం గ్రామానికి చెందిన యువత నూతన గుడి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.యువత లో ఒకరైన గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి టీచర్ అక్బర్,ఆర్థిక సహకారం అందించడం తో గ్రామానికి చెందిన ఐదుగురు యువకుల తో నూతన గుడి నిర్మాణానికి భూమి పూజ చేసి గుడి నిర్మాణాన్ని ప్రారంభించారు.గ్రామ యువత చేసే పనిని గమనించిన గ్రామ ప్రజలు యువత కు తోడయ్యారు.గుడి నిర్మాణం లో గ్రామ ప్రజలు భాగస్వామ్యం అయ్యారు.గ్రామ ప్రజల,దాతల సహకారం తో మూడు సంవత్సరాలలో నూతన గుడి నిర్మాణం పూర్తి చేసి ఏప్రిల్ 28 వ తేదీన విగ్రహ ప్రతిష్ఠ కు నూతన గుడిని సిద్ధం చేశారు.గ్రామం లో ఒక నూతన పండుగ వాతావరణాన్ని కల్పించారు.గుడి నిర్మాణం లో గ్రామ యువకులు పట్టుదలతో చేస్తున్న పనిని చూసి గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఏది ఏమైనా గ్రామ ప్రజల నలభై ఏళ్ళ కలను సాకారం చేసిన గ్రామ యువతను,గుడి నిర్మాణానికి మొదటి దశ లో ఆర్థిక సహకారం అందించిన గ్రామ యువకుడు అక్బర్ ను గ్రామ ప్రజల తో పాటు పలువురు వారిని అభినందిస్తున్నారు.

# బావిలో దుకి ఆత్మహత్య చేసుకున్న వృద్ధురాలు

**టీ మీడియా,ఏప్రిల్ 19,ఓదెల:**



పెద్దపెల్లి జిల్లా వదల మండల కేంద్రంలో, చింతం లక్ష్మి (74) సంవత్సరాల,వృద్ధురాలు నాగులకుంట కట్ట వెనకాల ఉన్న బావిలో దాదాపు ఉదయం 5 గంటలకు పడి మృతి చెందింది స్థానిక వివరాల్లోకి వెళితే ఓదెల గ్రామానికి చెందిన చింతం లక్ష్మి వయసు 74 భర్త పేరు చంద్రయ్య వయసు 80 తన ఫిజికల్గా ఆరోగ్యపరంగా బాగా లేకపోవడంతో నిత్యం ఇంట్లో ఏదో రకమైన ఇబ్బందులను భరించలేక ! శుక్రవారం ఐదు గంటలకు లేచి నాగులకుంట వెనకాల ఉన్న బావిలో పడి ఆత్మహత్య చేసుకుంది వెనకాలనే ఆమెను గమనించుకుంటూ వచ్చిన గ్రామస్తులు ఆమె అందులో పడగానే 20 25 నిమిషాల తేటతోనే ఆమె కాపాడే ప్రయత్నం చేసినా ఫలితం లేకుంట పోయింది అని గ్రామస్తులు తెలిపారు వెంటనే పొత్కపల్లి ఎస్ఐకి సమాచారం అందడంతో సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టి మృతదేహాన్ని పోస్టుమార్టంకి పంపించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏ ఎస్ ఐ లక్ష్మీ రాజం గౌడ్ తెలిపారు,భార్య చనిపోయిన విషయం తెలుసుకున్న భర్త చంద్రయ్య విలపిస్తున్న తీరు అందర్నీ కలిసివేసింది కడదాకా నాతోటి ఉంటా అని ప్రమాణం చేసి నన్ను ఒంటరి వాడిని చేసి పరలోకానికి వెళ్లిపోయిందని కన్నీరు మున్నీరు పెట్టుకున్న తీరు ప్రజలను కలిసివేసింది అదేవిధంగా. ఈ కుటుంబానికి గతంలో బంగారం ఎంతో కొంత దొరికిందని వాళ్ళ కుటుంబానికి బంగారి లక్ష్మీ చంద్రయ్య అని పేరు ఉందని ఇప్పటికి ఊర్లో బంగారు ఒళ్ళు అని పిలుస్తారు

మృతురాలకు ఒక కొడుకు రమేష్ వివాహం జరిగింది అతనికి ఇద్దరు కొడుకులు. ఇద్దరు కూతుర్లు పెద్ద కూతురు సరిత చిన్న కూతురు రజిత వీరికి పెళ్లిలై మంచి కుటుంబములకు ఇచ్చి పెళ్లి చేసి పంపించారు అదేవిధంగా కొడుకును అల్లారు ముద్దుగా పెంచుకొని ఆస్తిపాస్తులు ఇచ్చి భార్యాభర్తలు ఇప్పుడు ఫిజికల్గా భార్యాభర్తలు ఇద్దరు ఆరోగ్యంగా లేకపోవడం తీవ్ర అనారోగ్య పాలై ఇంట్లో ఒక సమస్యగా మారింది ? అది భరించలేకనే శుక్రవారం బావిలో దునికి ఆత్మహత్య చేసుకుందని పలువురు గ్రామస్తులు తెలిపారు.




## చెప్పుడు మాటలు విని కాంగ్రెస్ నాయకులను తప్పుదోవ పట్టిస్తున్న ఎమ్మెల్యే

- అవినీతి అక్రమాలను ప్రోత్సహించి ఉంటేవేల కోట్లకు అధిపతిగా ఉండే వాడు

**టీ మీడియా, ఏప్రిల్ 19, వనపర్తి బ్యూరో :**



సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను చూసి నిజంగా బాధిస్తుంది. వనపర్తి ఎమ్మెల్యే నిజంగా నికార్సైన నిక్కచ్చి అయినా వ్యక్తి అని ఒక మాట అంటే వెనుకకు తీసుకోరు అని ఇచ్చిన మాటకే కట్టుబడి ఉంటాడు ఇంత వరకు అనుకున్నాను.కాని గురువారం రాత్రి రాజీవ్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీలో ఏమైనా చిన్న చిన్న సమస్యలు జరిగిన అది మా అంతర్గత విషయం ఈ రోజు ఓ మాట అనుకున్న రేపు మళ్ళీ కలిసి మాట్లాడుకొని పని చేసుకుంటాం అంటే చాలా ఆనంద పడ్డాను అని వనపర్తి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం ఉదయాన్నే సోషల్ మీడియా గ్రూపులలో చూస్తూ ఉంటే వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి రాత్రి మాట్లాడిన మాటలు అప్పుడే మర్చిపోయి కొత్త పల్లవి ఎత్తుకోవడం గౌరవ చిన్నారెడ్డి వర్గాలు చేస్తా ఉన్నారు. చిన్నారెడ్డి అక్రమార్కులను గత ప్రభుత్వ నాయకులను కలుపుకొని కుట్ర పండుతున్నారు. అపవాది నెట్టడానికి ప్రయత్నం చేస్తా ఉంటే బాధ కలిగే ఈ వీడియో చేయవలసి వచ్చింది. వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన వ్యక్తిగా ఉన్న నన్ను కించపరిచే విధంగా అంతేకాకుండా వనపర్తి నియోజకవర్గం మండలాలలో మండల పార్టీ అధ్యక్షులను గాని పట్టణ పార్టీ అధ్యక్షులను గాని గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని అంట పట్టుకొని ఉన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులని కార్యకర్తలను ఏదైనా కార్యక్రమం ఉంటే పేరుకే అంటి ముట్టనట్టుగా సోషల్ మీడియా గ్రూపులలో హాజరుకావాలని పెట్టడమే తప్ప మౌలికంగా పాలన షెడ్యూల్ ఉంది అని షెడ్యూల్ ప్రకటించే ముందు సంబంధించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునికి తెలిపే బాధ్యత నియోజకవర్గ నాయకులకు లేదా. ఇప్పటివరకు జరిగిన ఎమ్మెల్యే వర్గాలను చిన్నారెడ్డి చేస్తున్నారు అన్న తర్వాత నీ మాటలు మాట్లాడాల్సి వస్తుంది. తప్ప మరొకటి లేదు నిన్న కూడా జరిగిన సంఘటనపై ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది. కానీ ఎమ్మెల్యే కి ఎక్కడ కూడా ఎమ్మెల్యే ని కించపరచకుండా మాట్లాడడం జరిగింది కానీ రాత్రి అంత గౌరవపదంగా మాట్లాడిన ఎమ్మెల్యే ఉదయాన్నే లేచేసరికి ఎవరు తప్పుదోవ పట్టించారు. అసలు మీ వెనుకలో ఉన్న షాడో ఎమ్మెల్యేలు ఎవరు. ప్రతి మండలంలో షాడోగా వారు ఏది చెప్తే అదే అనే విధంగా మీరు అంట ఉన్న వర్గమునే పదము ఎంతవరకు సమాజసం.ప్రతి మండలంలో ఒక్కరి ఇద్దరిని పార్టీకి సంబంధం లేని వ్యక్తులను తయారుచేసి పూటకు ఓ పార్టీని మారే వారిని మీ పక్కన పెట్టుకొని కొందరు మాత్రమే నిజాయితీ అయిన కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్న వారికి గౌరవం ఇవ్వకుండా ఈ మధ్యకాలంలో వనపర్తి మున్సిపల్ అవిశ్వాసంలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించినటువంటి ఐదు మంది కౌన్సిలర్లు ఉంటే కనీసం సమాచారం ఇవ్వకపోవడం అవిశ్వాసం పెట్టాలంటే జిల్లా పార్టీ అధ్యక్షిని ఇన్వాల్వ్మెంట్ ఉండాలి వీపు జరిచేయాలి అని అలాగే వాటికి సంబంధించినటువంటి ఐదు మంది కౌన్సిలర్లు ఉన్న వారిలో ఒకరికి కూడా కనీసం వైస్ చైర్మన్ అయ్యే అర్హత లేదా ?

ఎందుకు ఎమ్మెల్యే ఆ విధంగా మీరు ఆలోచించలేదు.

పార్టీ ని బతికించడానికి పది సంవత్సరాలు కాళ్లకు గజ్జలు కట్టుకుని ఒకవైపు చిన్నారెడ్డి గారు మరోవైపు నేను మండల పార్టీ అధ్యక్షులు పట్టణ పార్టీ అధ్యక్షులు గ్రామాలలో కార్యకర్తలు నాయకులు ప్రతి గడపకు తిరిగి అధికారంలోకి వస్తే మా బతుకులు మారుతాయని పార్టీని బతికించే తరుణంలో ఎంపీ ఎలక్షన్స్ లో సన్నహిక సమావేశాలను అకస్మాత్తుగా పెట్టి కనీస సమాచారాన్ని ఆ మండల పార్టీ అధ్యక్షులకు గాని ఇవ్వకుండా చివరికి మీరు చేస్తున్న తప్పిదం ఆనాడు కష్టకాలంలో పార్టీని అంటూ పెట్టుకుని ఉన్న కార్యకర్తలను కాదని ఇందిరమ్మ కమిటీలను నేను వేస్తున్నాను నేను కొత్తగా చేస్తా ఉన్నాము అనడం ఎంతవరకు సమంజసమని ఒకసారి ఆలోచించుకోవాలి.

మీకు ఇచ్చింది అనే గౌరవం తోటే అధిష్టానం బి ఫామ్ చివరికి చిన్నారెడ్డి కనుక పార్టీ క్రమశిక్షణలో లేకపోతే నీపై ఇండిపెండెంట్గా పోటీ చేసే శక్తి లేనటువంటి అనుకుంటున్నారా మీరు కచ్చితంగా చిన్నారెడ్డి కాంగ్రెస్ పార్టీ అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి పనిచేయాలని సందర్భంలో గతంలో 10 సంవత్సరాల మీరు అధికార పార్టీలో ఉన్నప్పటికీ కూడా మీరు గత మాజీ మంత్రి కలిసి కాంట్రాక్ట్ పనులు చేసినప్పుడు కూడా పార్టీలోకి ఆహ్వానించినప్పుడు మేము వ్యతిరేకించామా అనేది ఆలోచించాడు .మీరు చిన్నారెడ్డి పార్టని బతికించాలని ప్రయత్నం చేసి ఆరోజు పైసలు లేవు అని కుంటి సాకు చెప్పుతూ ఇచ్చిన టికెట్ ని కూడా కేటాయించి అవమానించిన కూడా మనమందరం పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని పార్టీ నిర్ణయించిన అభ్యర్థిని గెలిపించాలని అందరికీ ఆదేశించడం జరిగింది. కానీ ఏదో ఒక సంఘటన జరిగితే ఆ సంఘటనని చిన్నారెడ్డి కి అంటగడుతూ లబ్ధి పొందాలి ఇలా ప్రచారం చేయడం ఎంతవరకు శ్రేయస్కరం. పార్టీని బలపరిచే విధానంలో భాగంగా చేరికల విషయంలో కూడా స్థానిక నాయకులకు కార్యకర్తల సమన్వయంతోనే జరగాలి స్వతగా మీరు ఎంతమంది కండువాలు కప్పిన ఎవరికైనా సమాచారం ఇచ్చారా ? స్థానిక నాయకుల స్థానిక నాయకుల అభిప్రాయం తెలుసుకున్నారా? ఇంతవరకు మీరు ఎవరిని చేర్చుకుంటున్నారు ఎవరు ఎంతమందికి పనిచేస్తున్నారు తెలియడం లేదు నిజమైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎక్కడ పోవాలి.మీ మాటలు వింటా ఉంటే చాలా సంతోషంగా కడుపు నిండుతా ఉంటుంది నా గుండెలో పెట్టుకొని చూసుకుంటా నా కడుపులో పెట్టుకొని చూసుకుంటా నాకు వర్గాలు లేని వివాదాలు లేవు అని ఇలాంటి వాణి ముత్యాలు వింటా ఉంటే కడుపు నిండుతుంది కానీ ఆచరణలో మాత్రం నీ పక్కన ఉన్నటువంటి నిజమైనటువంటి కాంగ్రెస్ కార్యకర్తలను పక్కకు పెట్టి సోలాభం కోసం ఇతర పార్టీల నుండి వచ్చిన కొంతమంది మిమ్మల్ని తప్పద్రోహ పట్టిస్తూ ఉంటే రాత్రి ఒక లా మరోలా మాట్లాడే విధంగా వర్గాలను తయారు చేస్తున్నది ఎవరు అనేది మీరే ఆలోచించుకోవాలి.

ఒకసారి నేను మిమ్మల్ని అడుగుతున్నాను 25 వేల మెజార్టీ వచ్చింది అంటున్నారు కదా మీరు ఏ రోజైనా ఎప్పుడైనా ఎక్కడైనా ఎన్ని గ్రామాల మీరు తిరిగారు వనపర్తి నియోజకవర్గంలో దగ్గర దగ్గరగా 40 నుండి 45 గ్రామాలలో మీరు తిరగకపోయినా వనపర్తి పట్టణంలో సందర్శించారు అయినప్పటికి శ్రీరంగాపురం పెబ్బేర్ మండలాలలో పదివేల ఓట్ల మెజార్టీ మీకు పదాయి మిగిత నియోజకవర్గం మొత్తం 15000ఓట్లు మెజార్టీ ఓట్లు పడావి అంటే గత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తల చిన్నా రెడ్డి కష్టం లేదా ?ఈ రోజు నీ పక్కన ఉండి నిన్ను తప్పు ద్రోహ పట్టించే వాళ్ళు ఎంతమంది ఎంత మెజార్టీ తెప్పించారు ఆలోచించాలి. ఒక్క ఆయన రాజీవ్ చౌరస్తాలో ఈరోజు ఒక నాయకుని గెలిపించం రేపు మరో నాయకుని తీసుకొస్తాం అని కనీసం మర్యాద లేకుండా మాట్లాడుతున్నాడు అలాంటి నాయకులు మిమ్మల్ని తప్పుదోవ పట్టిస్తున్నారు. వారి మాటలతో మీరు మోసపోకండి.మీరు చిన్నారెడ్డి కలిసి ప్రయాణం చేయాలనేది మా అభిలాష గతంలో ఎన్నో దాపాలుగా ఒక జిల్లా పార్టీ అధ్యక్షునిగా మిమ్మల్ని సమన్యాయం చేయడానికి ఇంత ప్రయత్నం చేశానో మీకు తెలుసు మీరు కూడా నేను చెప్పిన దానికి సరే అంటూ మీ దారిలో మీరు వెళ్లడం జరిగింది. అయినా మళ్లీ చెప్తున్నాను 50 సంవత్సరాలు కష్టాల్లో శిఖాలలో కుటుంబాలను పక్కనపెట్టి ప్రజల కోసం పనిచేసిన చిన్నారెడ్డి ఇలాంటి వర్గాలను ప్రోత్సహించడం లేదు కాంగ్రెస్ పార్టీని బతికించాలని ఎంతోమంది నాయకులను తయారు చేసిన చిన్నారెడ్డి గారిని వర్గాలను చేస్తున్నారని పదం వాడడం అవినీతిపరులకు అక్రమాలకు అండగా నిలుస్తున్నాడు అంటున్నారు కదా వారే గిట్ల అవినీతి అక్రమాలను ప్రోత్సహించి ఉందంటే ఈరోజు వేల కోట్లకు అధిపతి గా ఉండే వాడు నికార్సుగా బతికిన వ్యక్తి గౌరవ చిన్నారెడ్డి ఇప్పటికి కూడా మించి పోయింది లేదు . బంద్ చేయండి కష్ట పద్ద ప్రతి కార్యకర్తకు దగ్గర కండి. వాటి చేరికలపై నేను ఎలాంటి కామెంట్ చేయడం లేదు మనది అంత ఒక్క కుటుంబం పార్టీ మనుగడ చేకూరాలి అంటే చేరికలు అవసరమే. మీరు ఓ గొప్ప నాయకునిగా ఎదిగిన్నారు ఎవరో చెప్పుతే ఎవరో వద్దు అంటే మాట్లాడే పరిస్థితిలో మీరు లేరు ఒక్కసారి మనస్ఫూర్తిగా ఆలోచన చేయండి. పిలుపు ఇచ్చిన మీరు ఆదేశించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మీరు నిర్వహించే కార్యక్రమాలకు అండగా ఉంటాం.మరొకమారు తెలియజేస్తున్నాను సోషల్ మీడియా మాధ్యమాలలో రెచ్చగొట్టే విధంగా కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేయడం బంద్ పెట్టండి అని రాజేంద్రప్రసాద్ యాదవ్ శ్రీరంగాపురం జెడ్పిటిసి వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోరారు.

## పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**టీ మీడియా, ఏప్రిల్ 19, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా కేంద్రంలోని లలితా పబ్లిక్ హైస్కూల్లో శుక్రవారం ఘనంగా ప్రీ ప్రైమరీ విద్యార్థులకు ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ట్రాస్మా నాయకులు గంగవరం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ అంటే సాధారణంగా బిఎస్సి బీటెక్, బిఎ పూర్తి చేసిన వారిని గ్రాడ్యుయేట్స్ అంటారు. కానీ చిన్నారులు ఇంటి నుంచి పాఠశాల ప్రవేశానికి ముందు ప్రీస్కూల్ కిండర్ గార్డెన్, అప్పర్ గార్డెన్ లో వారికి ఆటల ద్వారా, మాటల ద్వారా, పాటల ద్వారా, అక్షరాలను చిత్రకళను, నేర్పడం పూర్తిచేసి, ఒకటవ తరగతికి ప్రమోషన్ చేసే సమయంలో ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ పత్రాలను అందజేస్తారని ఈ పాఠశాలలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు సంతోషం కరంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రవళిక, రామకృష్ణలు మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరంలో నూతన విద్యా విధానాల ద్వారా విద్యార్థులకు బోధన చేస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## బండరావి పాకుల గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తాం: ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**టీ మీడియా, ఏప్రిల్ 19, వనపర్తి బ్యూరో :** రేవల్లి మండలం పునరావాస గ్రామమైన కొత్త బండరావి పాకుల గ్రామం పై ప్రత్యేక దృష్టిసారించి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం బండరావికాకుల గ్రామంలో గ్రామస్తుల నిర్మించుకున్న నూతన గృహప్రవేశాలకు ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామంలోని బాలస్వామి, రాజాపురం నరసింహ, రాంరెడ్డి, శివయ్య, రమేష్ ల గృహప్రవేశాలలో ఎంఎల్ఏ పాల్గొన్నారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని గ్రామస్తులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్వతాలు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పర్వతాలు, మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యశీల రెడ్డి,సుల్తాన్, సురేష్ గౌడ్, రాజు, బాల్రెడ్డి, తిరుపతయ్య, సురేందర్, లింగస్వామి, శేఖర్, హోటల్ మల్లేష్ దెబ్బ మాధవ్ పాల్గొన్నారు.




## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

**టీ మీడియా,ఏప్రిల్ 19,ఎండపల్లి:** విద్యతోనే విద్యార్థుల జీవితల్లో వెలుగులు నింపగలమని అక్షర హై స్కూల్ ప్రిన్సిపల్ అనంతరెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలో అక్షర హై స్కూల్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో చిన్నారుల నృత్యలు పలువురికి అలరించాయి. పాఠశాలలో విద్యను అభ్యశించిన విద్యార్థులకు ఈ సందర్భంగాహెడ్ మాస్టర్ రమేష్, కరస్పండెంట్ ఆశిరెడ్డి లు విద్యార్థులకు సర్టిఫికెట్ లుబహుకరించారు.ఈకార్యక్రమంలో మంగ,లత, జ్యోతి లక్ష్మి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రిన,దామోదరరెడ్డి, గోమతి, సౌందర్యఅశ్విని, పద్మ, సరిత, విజయలక్ష్మి, రాధ,సౌజన్య,శృతి,శ్రీలత,శ్రవంతి , శాన్విత,శ్రవంతి,అభిలాష్ తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## దామోదర్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీపీ, జడ్పిటిసి.

**టీ మీడియా,ఏప్రిల్ 19, చిన్నంబావి:** మండలం పెద్దమార్ గ్రామానికి చెందిన దామోదర్ గౌడ్,జూరాల ప్రియదర్శిని లో లస్కర్ విధులు నిర్వహిస్తున్నారు.దామోదర్ గౌడ్ ఆకస్మికం గా మృతి చెందిన విషయం తెలుసుకున్న మండల ఎంపీపీ సోమేశ్వరమ్మ, జడ్పిటిసి వెంకట్రామమ్మ,లు దామోదర్ గౌడ్,కుటుంబ సభ్యులను పరామర్శించారు.కుటుంబాన్ని పోషిస్తున్న పెద్దదిక్కైన దామోదర్ గౌడ్ మరణించడం ఆ కుటుంబానికి తీరని లోటని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు.సంబంధిత అధికారుల తో మాట్లాడి తక్షణమే దామోదర్ గౌడ్ కుటుంబ సభ్యులను ఆదుకొనుటకు వారి కుటుంబంలో దామోదర్ గౌడ్,భార్యకు ప్రభుత్వపరంగా ఉద్యోగం కల్పించి ఆర్థిక చేయూతను అందించాలని ఇరిగేషన్ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ని కలిసి ఆ కుటుంబం సాధక బాధకాలు వివరించి మరణించిన దామోదర్ గౌడ్,భార్య ఇద్దరు కుమార్తెలకు తల్లిదండ్రులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో వారి వెంట బి.ఆర్.యస్.నాయకులు, తదితరులు,వున్నారు.